## గోవులు సకల దేవతల స్వరూపం : గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవంలో ఆదివారం రాష్ట్ర బిజెపి మాజా ప్రధాన కార్యదర్శి సి గోదావరిఅంజిరెడ్డి పాల్గొని గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవులు సకల దేవతల స్వరూపం, గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే అని అన్నారు. వాటి నుండి వచ్చే స్వేచ్ఛమైన పాలు, తల్లిపాల కన్నా శ్రేష్టమైనవి, పిల్లలు తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అలాగే ఔషధాలకు గోవు పంచకం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గోవుల కోసం ఉత్సవాలను ఏర్పాటు చేసుకోవడం మనం ఇచ్చే నిజమైన ప్రాధాన్యత ఏంటో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, చేవెళ్ల డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పృధ్వీరాజ్, బిజెపి పటాన్‌చెరు ఇంఛార్జ్ రాజశేఖర్‌రెడ్డి, అమీన్‌పూర్ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, ఆదెల్లి రవీందర్, ఆగారెడ్డి, నరేష్, పరమరెడ్డి, బసమ్మ, గీతా, పూర్ణిమ, మల్లేష్, రవినాయక్, కృష్ణ పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**
నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పాపన్నపేట మండలం మిన్పూర్ గ్రామానికి చెందిన బోయిని చంద్రకళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం గ్రామ సర్పంచి మర్రి లింగారెడ్డి ద్వారా తెలుసుకుని వెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నిమ్స్ హాస్పిటల్‌కు 3 లక్షల రూపాయల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా బోయిని చంద్రకళకు సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, నాయకులు రాగి అశోక్, అరవింద్‌గౌడ్, శ్రీనివాస్, శివరామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సత్యవతి రాథోడ్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి సత్యవతి రాథోడ్

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలన సాగిస్తున్నారని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల ఆలయాన్ని మంత్రి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రిని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో అర్చకులు మంత్రలు వల్లిస్తుండగా మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి ఆశీర్వచాలను చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్‌లు మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గంగ, యమున, సరస్వతి నదుల సమ్మేళనమైన భారత దేశాన్ని భారతీయ జనతా పార్టీ మతాలను వేరు చేస్తూచిచ్చుపెట్టే యత్నం చేస్తోందని విచారం వ్యక్తం చేశారు. బిజెపికి అడ్డుకట్టే వేసేందుకే కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. తెలంగాణలో సిఎం కేసిఆర్ ఆలయాలకు పెద్దపీట వేశారని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలను దేశ ప్రజలకు అందించడమే కేసిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, సర్పంచ్ సంజీవరెడ్డి, ఆలయ ధర్మకర్తలు వెంకటేశం, పెంటయ్య, నాగభూషణం, మనోహార్, యాదగిరి, బాగరెడ్డి, సాయిలు, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

## 27న నియోజకర్గంలో మంత్రి పర్యటన

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీన మంత్రి హరీస్‌రావు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 27న ఉదయం 9 గంటలకు కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓపి బ్లాక్‌ను, ఉదయం 9.30గంటలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్ ఎక్స్ రోడ్, అల్గోల్ క్రాడ్‌రోడ్డుకు బిటి రెన్యూవల్‌కు శంకుస్థాపనలు చేసి కమ్యూనిటీ హాల్‌కు సంబం ధించిన ప్రొసీడింగ్ పంపిణి చేసి బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. ఉదయం 10.45 గంటలకు జహీరాబాద్ పట్టణంలోని మినీ హజ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన 11 గంటలకు సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తారన్నారు. 11.30 గంటలకు జహీరాబాద్ మండలంలోని హోతి(కె) గ్రామంలో షాదీఖానా నిర్మాణానికి శంకు స్థాపన, 11.45 గంటలకు కేజీబివి పాఠశాల భవనంను ప్రారంభిస్తా రన్నారు. 12గంటలకు జహీరాబాద్ పట్టణంలోని గడివీధిలో బస్తీ దవఖానాను ప్రారంభిస్తారని, 12.15 గంటలకు రహమత్ నగర్‌లోని డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధివినాయక ఆలయంలో కొనసాగుతున్న 223వ జయంతి ఉత్స వాల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అల్గోల్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. 4 గంటలకు ఝరాసంగంలోని కేజీబివీ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారని, 4.30 గంటలకు ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో లబ్దిదారులకు ధరణి కింద ల్యాండ్ రికార్డ్ సర్టిఫికెట్టను మంత్రి తన్నీరు హరీష్‌రావు అందచేస్తారని కలెక్టర్ శరత్ పేర్కొన్నారు.

## మలన్న సన్నిధికి తరలివచ్చిన భక్త జనం



స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి అలయానికి అదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అదివారం సెలవు దినంతో కావడంతో భక్తులు తమ పిల్లాపాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు స్వామి వారికి అభిషేకం నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దరి ్శంచుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్దలతో బోనం సమర్పించారు. మరి కొందరూ రాతిగీరల వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఈవో బాలాజీ, ఎవో అంజయ్య, చైర్మన్ గీస బిక్షపతి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, ధర్మకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు స్థలం పరిశీలన

**ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీన మంత్రి హరీష్‌రావు మండలంలో పర్యటించనున్నందున ఆదివారం ఆర్‌డిఓ రమేశ్ బాబు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు స్థలాన్ని పరిశీలించారు. 27న ఉదయం సాయంత్రం 4 గంటలకు ఝరాసంగంలోని కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించి, 4.30 గంటలకు మండలంలోని బిడేకన్నె గ్రామంలో లబ్దిదారులకు ధరణి కింద ల్యాండ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌లను పంపిణి చేయనున్నారు. మంత్రి పర్యటన సజావుగా, విజయవంతంగా ముగిసేలా ఆదివారం డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఆర్‌డిఓ రమేశ్ బాబులు ఆయా గ్రామాలను సందర్శించి పనలను పరిశీలించారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ, డిసిసిబి చైర్మన్

# పేదలకు సేవచేయడమే ప్రభుత్వ లక్ష్యం

### క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్రం తెలంగా... మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌తో కేక్ కట్‌చేసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలే బిఆర్ఎస్ ప్రభుత్వానికి, పార్టీకి ఆత్మబందువులని పేదలకు సాయం చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహించడంతో పాటు రెండు రోజుల పాటు సెలవు దినాలు ప్రకటించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని అన్ని కులాలు, మతాలు కలిసి ఉన్న దేశమని తెలిపారు. సిద్దిపేట సీఎస్ఐ చర్చి 150 యేండ్లు పూర్తి చేసుకొని ఉత్సవాలను జరుపుకుంటున్న సందర ్భంగా సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఫాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**బొగ్గులోనిబండలో బిఆర్ఎస్ జెండావిష్కరణ**

బాయికాడ విద్యుత్ మీటర్లు పెట్టలేదని 5 యేండ్ల నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.30 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బొగ్గులోనిబండ గ్రామంలో అదివారం బిఅర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తానని తెలిపారు. పెద్దమ్మ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దశల వారిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, రైతు సమన్వయ సమతి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న బండి సంజయ్

## నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**సదాశివపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** బిజెపి నియోజకవర్గ నాయకులు శివరాజ్‌పాటిల్ తయారు చేయించిన 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆవిష్కరించారు. నూతన సంవత్సర క్యాలండర్‌ను తయారు చేయించిన నియోజకవర్గ బిజెపి నాయకులు శివరాజ్‌పాటిల్‌ను బండి సంజయ్ అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి చంద్రశేఖర్, సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ సిహెచ్ సత్యనారాయణ, నాయకులు బ్రహ్మానందరెడ్డి, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వరుడికి 24 కిలోల వెండి అందజేత

**ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మహారాష్ట్రకు చెందిన భక్తులు మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవీ సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామికి 24 కిలోల వెడి ఆభరణాన్ని అందచేశారు. ఆలయానికి వెండి ఆభరణాన్ని అందించిన దాతకు ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్‌లు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు ఆలయంలో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మునిపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సంగారెడ్డి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంలో ఆదివారం నాడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రసూల్ పటేల్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల చర్చీలకు కేకులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా కేకులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ముక్తంపల్లి చర్చీలో జరుకున్న క్రిస్మస్ వేడుకల్లో రసూల్ పటేల్ కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేశ్వరావు, యువత అధ్యక్షులు రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చర్చీలకు కేక్‌లను పంపిణీ చేస్తున్న దామోదర రాజనర్సింహ, రసూల్ పటేల్



మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామా ల్లో ఆదివారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి తమ కుటుంబ సభ్యులతో చర్చిలకు చేరుకుని ప్రభువును ఆరాధించారు. జహీరాబాద్ పట్టణ శివారులోని అల్లీపూర్ చర్చిలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అక్కడి వారికి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్ జాన్ వెస్లీ, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు, యువకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ఎంపి శుభాకాంక్షలు...**

క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఆదివారం ఎంపి బిబి పాటిల్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు తీపిని తినిపించి పర్వదిన శుభాకాం క్షలు తెలిపారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ డిఎస్‌పి రఘు, పట్టణ సిఐ, ఎస్‌ఐలతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యేకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు మల్కాపురం శివకుమార్, ఎంపి తన్వీర్, మురళీక్రిష్ణ గౌడ్, మంకాల్ సుభాష్, గుండప్ప, ఫరీద్, వైద్యనాథ్, ఇజ్రాయిల్ బాబి, సయ్యద్ మోహియొద్దిన్, పెంటారెడ్డి, సిఐ తోట భూపతి, ఎస్‌ఐలు శ్రీకాంత్, పరశురాం, వినయ్‌కుమార్, కాశీనాథ్, రాజేందర్‌రెడ్డి, సురేష్ తదితరులు ఉన్నారు.

## సాయిబాబా దేవాలయం 17వ వార్షికోత్సవ వేడుకలు

**రామాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటిరోజు శనివారం గణపతి పూజ, పుణ్యవచనం, అఖండ దీపారాధన, నిర్వహించారు. ఆదివారం రెండవరోజు ఉదయం ప్రాంగణంలో హోమం నిర్వహించి, మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.
జనవరి 2నుండి 4వరకు శ్రీ మాదవానంద స్వామి ఆశ్రమంలో...

## అక్షర లక్షల శ్రీ గాయత్రీ మహా మంత్ర పునశ్చరణ యజ్ఞం

**రామాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** జనవరి 2 నుండి 4 వరకు కొల్చారం మండలంలోని రంగంపేట శ్రీ మాదవానందస్వామి వారి ఆశ్రమంలో నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అక్షర లక్షల శ్రీ గాయత్రీ మహా మంత్ర పునశ్చరణ యజ్ఞం నిర్వహించబడుతుందని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి శాస్త్రుల మధు శ్రీ శర్మ తెలిపారు. కావున అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గాయత్రి మాత సంపూర్ణ ఆశీస్సులు పొందాలని సూచించారు.

## ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ

**మెదక్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లాల విజయ్ కుమార్, పట్టణ ఇంచార్జ్ తాలపల్లి రాజశేఖర్, ఓబీసీ అధ్యక్షులు బక్కవారి శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవనదుర్గా భవాని మాత ఆలయంలో భక్తుల సందడి

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మండలంలోని ఏడుపాయల్లో కొలవున్న శ్రీవన దుర్గా భవాని మాతను ఆదివారం ఆయా ప్రాంతాల భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలతో అమ్మవారి సన్నిదికి చేరుకుని సమర్పించారు.

అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమా ర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఇఓ సార శ్రీనివాస్, సిబ్బంది, ఆలయ ధర్మకర్తలతో తగు ఏర్పాట్లు చేశారు.

ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్థివ శర్మ, రాజశేఖర్ శర్మ, నాగరాజు శర్మలు వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





దుర్గా భవానిమాతకు పూజలు చేస్తున్న అర్చకులు, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

## ప్రశాంతంగా క్రిస్మస్ వేడుకలు

### -ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో గల సీఎస్ఐ చర్చిలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్ పట్టణంలో గల ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిని చూసేందుకు, ప్రార్థనలు జరిపేందుకు భక్తులు సందర్శించడం జరిగిందని, ఈ జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ఇబ్బందులు పడకుండా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో, ట్రాఫిక్ నియంత్రణలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినలున తెలిపారు. తప్పిపోయిన చిన్నపిల్లల గురించి పోలీస్ కంట్రోల్‌రూం ఏర్పాటుచేసి సురక్షితంగా తల్లిదండ్రులకు, బంధువులకు అప్పజెప్పడం జరిగిందని, పటిష్టమైన భద్రా చర్యల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఈ సందర్భంగా తెలపారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

### ఎంపి ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**తొగుట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా బిఅర్ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకట్రావుపేట చర్చిలో అదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. భారతదేశం అంటేనే విభిన్న వర్గాలు, మతాలు, ప్రాంతాల కేంద్రమని, భిన్నత్వంలో ఏకత్వమే దేశ ఔన్నతా ్యన్ని చాటి చెప్పుతుందన్నారు. ఇలాంటి సందర్భంలో మతాల మధ్య చిచ్చు పెట్టి కొందరు లబ్దిపొందాలని చూస్తున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అన్ని మతాలు, కులాల వారికి సమాన ప్రాధాన్యత ఇస్తూ.. మత సామరస్యాన్ని కాపాడుతూ దేశానికి అదర్శంగా నిలుస్తున్నారన్నారు హైదారాబాద్‌లో క్రైస్తవుల కోసం భవనం నిర్మించిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. వెంకట్రావుపేట క్రైస్తవుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిని ఫాస్టర్ సత్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు జీడిపల్లి రాంరెడ్డి, దోమల కొమురయ్య, బక్కి వెంకటయ్య, కంకణాల నర్సింలు, పత్కుల లీలాదేవి వెంకటేశం, బొడ్డు నర్సింలు, పాల లక్ష్మణ్‌గౌడ్, మల్లేశం, పులిగారి శివయ్య, సుతారి రమేష్, భాస్కర్, రాంబాబు, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలి

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** డబుల్ బెడ్‌రూంల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు తప్పుల తడకగా తయారు చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారులు నిర్వహించిన సర్వేరిపోర్టును మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్, కుటుంబ సభ్యుల వివరాలు పరిశీలించి అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, గూడ పద్మ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, స్వాతి, ఎల్లయ్య, నవ్య, శోభ పాల్గొన్నారు.

## 28 నుంచి క్రికెట్ టోర్నమెంట్

**న్యాల్‌కల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హజరత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాలో ఈ నెల 28వ తేదీ నుంచి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు యండి ముస్తాక్ షా, సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ అజర్, రహీం ఖురేషిలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. టోర్నిలో పాల్గొనే క్రీడాకారుల జట్టు రూ. 1100 ఎంట్రీ పీజుగా చెల్లించాలని, ఈ నెల 27న టీంల డ్రా తీస్తామన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి టోర్నమెంట్ ప్రారంభం అవుతుందన్నారు. టోర్ని విజేత జట్టుకు 30 వేలు, రన్నర్ జట్టుకు 15వేల రూపాయలను అందచేయనున్నట్లు పేర్కొన్నారు. క్రికెట్ నియమనిబంధనలు పాటిస్తూ పోటీలు నిర్వహించడం జరగుతుందని, ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతుల అందజేత

**చిన్నకోడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నెహ్రూ యువ కేంద్ర సహకారంతో వాలీబాల్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో విలేజ్ క్లస్టర్ లెవెల్ చిన్నకోడూరు, నంగునూర్ వాలీబాల్ సీనియర్, జూనియర్ కబడ్డీ సీనియర్ టోర్నమెంట్‌ను ఎన్‌వైకే ప్రోగ్రాం అఫీసర్ కిరణ్ ప్రారంభించారు. సీనియర్ వాలీబాల్‌లో 16 జట్లు, జూనియర్ వాలీబాల్ నాలగు జట్లు కబడ్డీ సీనియర్ 8 జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ ఫైనల్‌లో పాలమాకుల జట్టుపై అదర్శపాఠశాల ఇబ్రహీంనగర్ సీనియర్ జట్టు విజయం సాధించింది. వాలీబాల్ జూనియర్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ చిన్నకోడూరు జట్టుపై అదర్శ పాఠశాల ఇబ్రహీంనగర్ జట్టు విజయం సాధించింది. కబడ్డీ సీనియర్ విభాగంలో మేడిపల్లి యూత్ జట్టుపై అదర్శ పాఠశాల ఇబ్రహీంనగర్ జట్టు విజయం సాధించింది. వాలీబాల్ కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లో ఇరు జట్లు హోరా హోరిగా పోరాడారు. అదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు చిన్నకోడూరు ఎస్ఐ శివానందం, సర్పంచ్ కాముని ఉమేష్‌చం ద్ర, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అదర్శపాఠశాల పిటి గుండి సంజీవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు కప్ అందిస్తున్న ఎస్ఐ, సర్పంచ్ తదితరులు

## బ్రతుకుదెరువు కోసం వచ్చిన మహిళ అదృశ్యం

**మొయినాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి బ్రతుకుదెరువు కోసం వచ్చిన ఓ మహిళ అదృష్టమైన సంఘటన మొయినాబాద్ మండల పోలీ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తేది 24,12,2022 సాయంత్రం 6:30 గంటల సమయంలో దినేష్ జందర్, తండ్రి నాందేవ్, చించోల్ గ్రామం జన్వాడ మండలము, బీదర్ జిల్లా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఇచ్చిన పిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేశారు, దినేష్, ఆమేతల్లి బ్రతుకుదేరువు కోసం వచ్చి మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో ఉంటూ కూలిపనిచేస్తు జీవణం సాగిస్తున్నారు, ఇతని తల్లి అయినటువంటి కృష్ణకళ భర్త లేట్ నాందేవ్, 21,12,2022 నాడు ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో నుండి బయటకు వెల్లి తిరిగి ఇంటికి రాలేదు, చుట్టుప్రక్కల మరియు బంధువు దగ్గర ఎంత వెతికిన ఆమే యొక్క అచూకీ లభించలేదు, ఇంట్లో నుండి వెళ్లపోయేటప్పుడు ఎరుపు రంగు చీర, పసుపు రంగు జాకెట్ వేసుకుంది, ఎత్తు 5ఫీట్లు తెలిసిన భాషలు హిందీ మరాఠీ, కన్నడ మాట్లాడుతూంది, ఆమేకు మతిస్దిమితం సరిగ్గాలేదని, ఫిర్యాదు ఇచ్చినాడు ఇట్టి విషయంపై కేసు నమోదుచేసుకోని పోలీసులు దార్యప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి కృషి

### అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు


సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాత వార్త:** సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తొలి కార్యవర్గ సమావేశం ఆదివారం టౌన్‌షిప్‌లోని కార్యాలయంలో జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాలనీవాసుల సమస్యల పరిష్కరం కొరకు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ లను త్వరితగతిన పరిష్కరించేందుకు కార్యాచరణ మొదలు పెట్టినట్లు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సెక్రటరీ పిఎన్. ఇందిరా ప్రియదర్శిని, కోశాధికారి భగవాన్ మిత్రనేని, కార్య వర్గ సభ్యులు అభిషేక్, జిఎస్. ప్రతిభ, ఎ.జోగేశ్వర్‌రావు, కస్తూరి ప్రగతి, వి. కొండయ్య, శశిధర్ లాల్, మందాడి మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం గ్రామ మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను శాలువాతో పాటు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటల్ జీ అందరికి ఆదర్శనీయం


వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**షాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్నం అటల్ బిహారీ వాజ్‌పేయి అందరికి ఆదర్శనీయమని బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినని పురస్కరించుకుని మండలంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ అభివృద్ధికి అటల్ జి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన ఆశల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు గుత్తి సురేష్, హరీష్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బర్క శ్రీశైలం, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్, మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు రాకేష్, గణేష్, మహేందర్, జంగయ్య, మహేష్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కాశీం మృతిపట్ల సంతాపం

### -అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి


కాంగ్రెస్ కార్యకర్త మృతదేహానికి నివాళులర్పిస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 25ప్రభాతవార్త**

కొడంగల్ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ.కాశీం మృతిపట్ల కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సంతాపం తెలిపారు.శనివారం రోడ్డు ప్రమాదంలో కాశీం మృతిచెందిన విషయం తెలుసుకున్న తిరుపతిరెడ్డి ఆదివారం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన కాశీం మృతిచెందడం పార్టీకి తీరని నష్టమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా నిలుస్తు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,నాయకులు ఆనంద్‌రెడ్డి,కొడంగల్ నయ్యూం,హమీద్,ఆసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజనుల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేనిసేవలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలోకి తీసుకువెళ్లడానికి 89వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అక్రమ్‌అలీ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీలకు పదవుల్లో రిజర్వేషన్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు రాజేశ్‌కుమార్, మహ్మద్ నౌషాద్, బొడ్డు నర్సింగ్‌రావు, జంగయ్య, వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్, రూపేష్‌కుమార్, బాలానగర్ గణేశ్ గౌడ్, నిఖిల్, విష్ణు, భరత్‌కుమార్, వంశీ, అంజయ్, బిన్ను, రిషికుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.


అంగడి చిట్టంపల్లి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం


మెథోడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


మౌంట్ సీయోన్ గాస్పల్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేస్తున్న నాయకులు, పాస్టర్లు

## లోక కల్యాణం కోసమే

# యేసు ప్రభువు భూమిపైకి వచ్చాడు

**పూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం క్రైస్తవ సోదరులు పూడూరు మండలంలో క్రిస్టమస్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి, పెద్ద ఉమ్మెంతాల్,మరియాపూర్,మేడిపల్లి కలాన్, చింతల్‌పల్లి, పూడూరు,మంచన్‌పల్లి, మాటుగూడ, నిజాంపేట్ మేడిపల్లి,ఘట్టుపల్లి,తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఉందయాన్నే లేచి ఇండ్లను శుభ్రపరుచుకొని, స్నానాలు ఆచరించి కొత్తబట్టలు దరించి,చర్చిల్లోకి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ఫాస్టర్లు ఏసుప్రభుకు సంబంధించిన ప్రార్థనలను చదివి వినిపించారు.ఒకరికొకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్న అనంతరం చర్చిల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఇండ్లల్లో తయా రు చేసిన వివిధ రకాల పిండి వంటలతో విందులను ఏర్పాటు చేశారు. అంగడి చిట్టంపల్లి విందులో సర్పంచ్ జయ మ్మదాస్ పాల్గొన్నారు.

### క్రీస్తు ఈ లోకానికి వెలుగై వచ్చాడు

**పాస్టర్, రెవ. దోరైరాజు, లక్ష్మికాంత్**

**మొయినాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** సుంగల్ గ్రామ మెథోడిస్ట్ చర్చిలో ఘణంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆదివారం క్రిస్మస్ పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో గత నెల 25 తేది నుండి ఆదివారం డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగ వరకు నిత్యం క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. క్రీస్మస్ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రెవ.దోరైరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవ. దోరైరాజు క్రీస్తును గూర్చిన వాక్యభోదన చేస్తు క్రీస్తు ఈ లోకానికి వెలుగైవచ్చాడని అన్నారు. దేవాదిదేవుని ఉన్నతమైన ప్రియమైన, కుమారుడుని ఈ లోక పాపములు జయించి, దేవుని మార్గంలో నడవాలని క్రీస్తు కల్వరిలో రక్తం చిందించాడని తెలిపారు. క్రీస్తు లోక రక్షకుడుగా బెత్లహే ములో ఓ చిన్న పశువుల పాకలో జన్మించాడని క్రీస్తుతోనే ఈ లోకానికి రక్షణ వచ్చిందన్నారు, క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరు గ్రహించి క్రీస్తు మార్గంలో నడువాలని, క్రీస్తు మా ర్గం అంటే క్రీస్తు చెప్పిన భోదలో నరహత్య చేయకు డదని, తోటివారిని తన వారిగా భావించాలని, నీదగ్గర రెండు చోక్కాలుంటే ఒక్కటి దానం చేయాలని, నీవద్ద రెండు పూటల భోజనం ఉంటే లేనివారికి ఒక పూట దానం చేయాలని చెప్పారు, సత్యం, దర్మం, శాంతి, సహనం, అనే ఆయుధాలను ప్రపంచానికి అందించిన యేసుక్రీస్తు మార్గంలో నడువడం ఎంతో ఉత్తమమన్నారు, అనంతరం సంఘకాపరి పాస్టర్ లక్ష్మికాంత్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆహ్వానాన్ని మన్నించి వాక్యభోదన చేసిన రెవ.దోరైరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞాతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు తిమ్మగల శేఖర్, కర్రోళ్ల సామయ్య, రామగళ్ల కిష్టయ్య, యవనస్తులు దన్‌రాజ్, కన్న, కర్రోళ్ల శ్రీకాంత్, ఎర్రోళ్ల రామచెందర్, అనీల్, గోపాల్, చెంద్రశేఖర్, మాల అనీల్, శ్రీధర్, సుబాష్, రాజు, సన్ని తధితరులు పాల్గోన్నారు.

### షాబాద్ మండలంలో..

**షాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోధరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నాగరగూడ, షాబాద్, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఆలయ ప్రార్థన మందిరాలకు క్రైస్తవ సోదరులు ఉదయానే వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తుల రాకతో పలు ప్రాంతాల చర్చీలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆయా చర్చీలల్లో యువతీ, యువకులు క్రీస్తును స్తుతిస్తూ పాడిన పాటలు భక్తులకు మైమరింపజేశాయి. ప్రార్థన మందిరాల ఫాస్టర్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. లోక కల్యాణం కోసం యేసు ప్రభువు భూమి పైకి వచ్చారని ఈసందర్భంగా గుర్తు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 25,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్ద ఎల్కచర్ల, తుమ్మలపల్లి గ్రామాల్లో గల చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో గల క్రైస్తవులు చర్చీలకు వేల్లి ప్రార్ధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుని పండగను సంతోషంగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు. క్రైస్తవులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో..

**ఘట్‌కేసర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో ఆదివారం క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు ఉదయం నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా మత పెద్దలు ఏసుక్రీస్తు ప్రవచనాలను వినిపించారు. ప్రజలు ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో నడవాలని ఫాస్టర్లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని గాస్పల్‌లోకల్‌చర్చి, మేరి మాత క్యాథలిక్ చర్చి, ఫిలదెల్ఫియా చర్చీల్లో, బాలాజీనగర్, గాంధీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, అంబేద్కర్‌నగర్, ఎన్ఎఫ్‌సినగర్, చౌదరిగూడ, మక్తా, సాదత్‌ఆలీగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, జోడిమెట్ల, ఎదులాబాద్, కొండాపూర్, లింగాపూర్ తదితర గ్రామాల్లోని చర్చిలన్ని కిక్కిరిసి పోయాయి. బాల ఏసు జననానికి సంబంధించిన నాటకాలను, క్రిస్‌మస్ చెట్టును ప్రదర్శించారు. శాంతాక్లాసా చర్చీల్లో సందడి చేసి చిన్నారులకు బహుమతులు అందజేశారు. క్రిస్‌మస్ సందర్భంగా ప్రార్ధణ మందిరాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఈసందర్భంగా యూత్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చర్చిలు, క్రైస్తవుల ఇళ్లపై నక్షత్రాలను ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్‌లో క్రిస్‌మస్ కేకులు, గ్రీటింగ్ కార్డులు, కానుకల విక్రయాలు జోరుగా జరిగాయి. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు క్రైస్తవులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, వార్డుసభ్యులు క్రైస్తవ సోదరులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు


ఘట్‌కేసర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

# ఘనంగా సర్వదోష నివారణ మహా యజ్ఞం

**మేడ్చల్, డిసెంబర్ 25. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో గల సాయిగీతాశ్రమంలో ఆదివారం సర్వదోష నివారణ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులతో ఏకకాలంలో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమై యజ్ఞం జరిపిన అనంతరం మద్యాహ్నం ఆశ్రమ వ్యవసాపకులు సాయికుమార్ మాట్లాడుతూ ఆదునిక పోకడలతో మనిషి చెడు అలవాట్లకు లోనై రోగాల భారిన పడుతున్నాడని, అజ్ఞానిగా కాకుండ జ్ఞానవంతమైన జీవనం జీవించాలని సూచించారు. పశు పక్షాదులు జ్ఞానంతో జీవిస్తాయని, అవి ఎప్పుడు కర్తవ్యాన్ని విడిచి బతుకవని తెలియజేశారు. మట్కా, గుట్కాలకు అలవాటు పడి జీవితాన్ని క్షీనింపజేసుకుంటున్నారని, ప్రస్తుత కాలంలో మనిషి జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా బారి నుండి తప్పించుకోవడానికి రోగ నిరోధక శక్తిని పెంపొందిం చుకోవాలన్నారు. అందుకు దార్మిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రజలు భక్తిని పెంపొందించుకుని మానసిక ప్రశాంతతతో జీవించాలని తెలిపారు. భక్తి భావంతో చెడు ప్రబావం మనిషి దరి చేరదని, ఇలాంటి దార్మక కార్యక్రమాల్లో పాల్గొడం వల్ల ఉల్లాసం ఏర్పడు తుందన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించే విదంగా దేవుడు చూడాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పూజలు, హోమాలు మనిషిని ఆరోగ్య జీవనం వైపు నడిపిస్తాయని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సామూహికంగా కొబ్బరికాయులు కొట్టడం ప్రత్యేకమైన కార్యక్రమమని తెలిపారు. ఇందులో పాలు పంచుకోవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ బాస్కర్‌యాదవ్, టీవీ యాంకర్ రవి, బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆశ్రమ మేనేజర్ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.


మహాయజ్ఞంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి


మనస్మృతిని దహనం చేస్తున్న నాయకులు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం

**కొడంగల్,డిసెంబర్ 25ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత ప్రజా సంఘాల ఆద్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమాన్ని చేపట్టారు.బీసీ సంఘం నాయకులు భీమరాజు అద్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు చంద్రయ్య,సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చం ద్రయ్య,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు సూర్యానాయక్,ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ జిల్లా మెంబర్ దస్తప్ప,అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు యూ. రమేష్‌బాబుస్వేరో తాలూకా అద్యక్షులు కుప్పగిరి సాయిలు,అంబేద్కర్ సంఘం పట్టణ అద్యక్షులు జగన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాకారులు బాలు, కేఎన్‌పీఎస్ కొత్తూర్ లక్ష్మన్న,కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్, శ్రీనునా యక్, చెన్నయ్య, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్‌లో..

**బొంరాస్‌పేట్,డిసెంబర్25,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ప్రజాసం ఘాల అధ్వర్యంలో మనుస్మృతిని దహనం చేద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం అని ప్రజాసంఘాల నాయకులు పత్రాలను దహనం చేశారు.దుద్యాల్ మండల కేంద్రంలో సిఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య,కొత్తూర్‌లో కొత్తూర్ చంద్రయ్య, సూర్యనాయక్ మనుస్మృతిని దాహనం చేశారు. భారతదేశంలో ప్రజల మధ్య అసమానతలు,హెచ్చుతగ్గులు, కులాలు, కులవృత్తులు, అంటరానితనం, బనిసత్వం వంటి వాటికి మూలమైనది మనుస్మృతి అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కెఎన్‌పిఎస్ సభ్యులు కె లక్ష్మయ్య, సర్పంచ్ మహమ్మద్ ఖాజా, గుణశేఖర్,బాలు,చిన్నయ్య, చందు,ల్మోణ్, రామకృష్ణ,లాలప్ప, నరేందర్, మల్లప్ప, మొగులప్ప,జగదీష్,నర్సిములు,రాజశేఖర్,కొనగల రమేష్, యాదప్ప, ఆశోక్,యువకులు పాల్గోన్నారు.

### తలకొండపల్లి మండల కేంద్రంలో..

**తలకొండపల్లి డిసెంబర్25,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మం శాస్త్రని దహనం చేశారు.1927 డిసెంబర్ 25న సమాజంలో అసమానతలకు ముఖ్య కారణమై వర్ణకుల, అంటరానితనాన్ని,అసమానతలకు అన్నిటికి మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రని వ్యతిరేకిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అతడి అనుచరులతో కలిసి మనుస్మృతిని దహనం చేశారు.మహారాష్ట్ర కొంకణ్ ప్రాంతం రాయగడ్ జిల్లాలోని మహాద్ అనే పట్టణంలో కొన్ని వేల మంది సమక్షంలో ఈ దహనం కార్యక్రమం జరిపారని తెలియాజేస్తూ దళిత బహుజనులు అందరూ కలిసి మానవ మనుగడకు వ్యతిరేకంగా ఉన్న మనుధర్మశాస్త్రను ఉక్కుపాదంతో అణిచివేయాలి తెలియజేస్తూ పిలుపు ఇచ్చారు.కృష్ణ,కిరణ్,నర్సింహా,మహేష్,తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగ జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రదాన కార్యదర్శులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి,ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ ఎన్ను యాదగిరి రెడ్డి,మండల అధ్యక్షులు దండే శ్రీశైలంలు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబెద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని కోరుకుంటూ వాజ్‌పేయి అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం,జిల్లా కార్యదర్శి పోట్టి రాములు,మాజి ఎంపిటిసి విష్ణువర్ధన్ రెడ్డి,రమణారెడ్డి,సతీష్,రావుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### వాజ్‌పేయి ఆశయాలు ఆదర్శం కావాలి: నడికుడి కృష్ణ

**యాచారం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

దివంగత మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపెల్లి అంజయ్య యాదవ్, నాయిని యాదయ్య, గోగికార్ రమేష్, గొల్లపల్లి శ్రీధర్, జంగయ్యగౌడ్, నక్క శ్రీను, మారగోని శేఖర్, నారిమల్ల రమేష్, పల్లపు నరేష్ పాల్గొన్నారు.

### నాగారంలో..

**నాగారం డిసెంబర్25,ప్రభాతవార్త :** మాజీ ప్రధాని అటల్ బీహర్ వాజ్ పేయ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ అన్నారు.భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బీహరి వాజ్ పేయ్ జయంతి కార్యక్రమాన్ని నాగారం మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షుడువేణుగోపాల్ మాట్లాడుతూ...అటల్ జీ ఆశయ సాధనాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,సేవ ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ.వార్డు కౌన్సి లర్ బుద్ధవరం లక్ష్మి,మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం,బొమ్మడి బుచ్చిరెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి,నక్క కిషోర్ గౌడ్,రామక్కపేట రవీందర్ రెడ్డి,కొండబోయిన నాగరాజు,శ్రీనివాస్ గౌడ్,దుర్వసుల సుందర్ ,జూపల్లి నరేష్,భాను గౌడ్,నాగరాజ్ యాదవ్,అక్కాల సురేష్,కమలాకర్ పాల్గొన్నారు

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, డిసెంబర్ 25. ప్రభాతవార్త :** మాజీ ప్రధాని అటల్ బీహర్ వాజ్‌పేయి జయంతి సందర్భంగా మేడ్చల్‌లో బిజెపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగన్‌గౌడ్, అంజనేయులు, పోచయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మజీద్ ఎక్‌ఖానా పునర్‌నిర్మాణానికి రూ. ఐదు లక్షలు మంజూరు

**శామీర్‌పేట, డిసెంబరు 25, ప్రభాతవార్త**

యాకుత్‌పూర్ గ్రామంలోని మజీద్ ఎక్‌ఖానా పునర్నిర్మాణానికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు నుంచి 5లక్షల రూపాయలు మంజూరు అయినట్లు యాకుత్‌పూర మజీద్ కమిటీ అధ్యక్షులు ఫరూఖ్ తెలిపారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, కేశ్వాపూర్ గ్రామాల మధ్య గల యాకుత్‌పూర్ మజీద్ ఎక్‌ఖానా నిర్మాణంకు నిధులు మంజూరు కావటంతో రాష్ట్ర చైర్మన్ ఆ మజీద్ కమిటీ అధ్యక్షునికి అందజేశారు. అయితే గత ఫిబ్రవరి మాసంలో యాకుత్‌పూర్‌లోని మజీద్ ఎక్‌ఖానాను కూల్చివేసిన సంఘటన తెలిసిందే. అయితే నాడు పర్యటించి మజీద్ పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తామని చెప్పిన విధంగ 5లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు చెక్కును పొందటం జరిగిందని ఫరూఖ్ పేర్కొన్నారు. ఆ మజీద్ కమిటీ సభ్యులు కూడ పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బొంరాస్‌పేట్,డిసెంబర్25,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిటీసి శ్రావణ్‌గౌడ్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 10వ వార్డులో గ్రామపంచాయతీ నిధులు 3లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు పనులను వార్డు మెంబర్ మాటూరి పందరి అధ్వర్యంలో ఆదివారం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఉపసర్పంచ్ అంజయ్య, రామకృష్ణ యాదవ్,లచ్చప్ప,జగన్,శేఖర్ యాదవ్,నరేందర్ సాగర్,పంచా యతీ కార్యదర్శి వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ 7వ వార్డులోని గాంధీనగర్ చర్చిలో జరిగిన క్రిస్‌మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని ఫాస్టర్ వివరించగా చైర్‌పర్సన్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా క్రిస్‌మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు తినిపించారు.

## రేపు మండల కాంగ్రెస్‌పార్టీ కమిటీ ఎన్నిక

బొంరాస్‌పేట్,డిసెంబర్25,ప్రభాతవార్త : సోమవారం నాడు నిర్వహించాల్సిన బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్‌పార్టీ కమిటీ ఎన్నిక మంగళవారం నాటికి వాయిదా వేయడం జరిగిందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27వ తేది మంగళవారం నాడు మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించడం జరుగుతుందని అయన అన్నారు.కావున కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందరు మంగళవారం హాజరుకావాలని కోరారు.

## అన్ని వర్గాల కోసం సముచిత స్థానం కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### -నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**మెదక్, డిసెంబర్25 ప్రభాతవార్త:**

గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం మగ్దుంపూర్ గ్రామంలోని చర్చిలో, బేతని అనాధ చిన్నారుల ఆశ్రమంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణామయుడైన ఏసు ప్రభువు దీవెనలతో అన్ని ప్రాంతాల్లోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి క్రిస్టయన్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

### శివ్వంపేట, ఉసిరికపల్లి గ్రామాల్లో..

క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకుని శివ్వంపేట, ఉసిరికపల్లి, కొట్టాల గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొట్టాల గ్రామంలోని చర్చిలో నిర్వాహకులు, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ్వంపేట చర్చిలో జరిగిన ప్రార్థనల్లో సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, సర్పంచులు సోని రవినాయక్, ఫణి శశాంక్‌శర్మ, సోము అశోక్, బాబురావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉసిరికపల్లి శ్రీనివాస్‌గౌడ్, పాస్టర్లు ఫాదర్ సాజీ వర్గీస్, ఓబులోసు కరుణాకర్, శిరోమణి, నాయకులు పిట్ల సత్యనారాయణ, సూర్యం చౌహాన్, బొద్దుల భిక్షపతి, షఫీయోద్దీన్, కోదాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మనువాదాన్ని దహనం చేసిన ప్రజాసంఘాల నాయకులు

## మనుసంస్కృతి దేశప్రగతికి గొడ్డలిపెట్టు

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** దేశంలోని ప్రజలు సామాజికంగా ఆర్థికంగానూ వెనకబడేందుకు మనువాదమే కారణమని నిరసిస్తూ మనువాదాన్ని హుస్నాబాద్ ప్రజాంఘాలు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేసాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాలకు చెందిన నాయకులు కేడం లింగమూర్తి, ముక్కెర సంపత్‌కుమా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 1927 లో మనుధర్మశాస్త్రాని న్ని దహనం చేసిన సంఘటనకు కొనసాగింపుగా ఆదివారం హుస్నాబాద్‌లోనూ చేపట్టాయి. దేశంలో అనాధిగా మహిళలు నిమ్నజాతులను మనువాదం పేరిట భయంకరమైన వివక్షకు గురిచేశాయని ప్రజాసంఘాలు విరుచుకుపడ్డాయి. కార్యక్రమంలో ప్రజాసంఘాలకు చెందిన నాయకులు మారెపల్లి సుధాకర్, ఎనగందుల శంకర్, వెన్న రాజు, సావుల రాజ మౌళి, ద్యాగల రమేష్, ఆరె కిశోర్, గడిపె బాలు, పొన్నాల అశోక్ పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని పెంపొందించడమే మజీద్ కమిటీ లక్ష్యం



మజీదును సందర్శిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని పెంపొందించడమే మజీదు కమిటీ లక్ష్యమని దుబ్బాక మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో జమ్మ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మజీదును సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి హజరై సందర్శించారు. ఈ సందర్భంగా ఎండి ఖలీల్ మాట్లాడుతూ ఈ మజీద్ సందర్శణలో అన్ని కులాలకు, మతాలకు అన్నివర్గాలవారిని ఆహ్వానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జాతీయ సమైక్యత, సోదరభావం పెపొందించడం అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు మత సమరస్యాన్ని, జాతీయ సమైక్యతను ఏర్పాటు చేయాలనేది ముఖ్య లక్ష్యం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సోదరబావంతో మెలగాలని, తరతమ్య భేదాలు లేకుండా అందరు సమానంగా జీవించాలన్నారు. ముస్లిల పట్ల అపోహలను తొలగించేందుకు ఇదో చిన్న ప్రయత్నమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి మండల కార్యవర్గం ఎన్నిక

**అక్బర్‌పేటభూంపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పాటైన అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని ఎస్‌బిఆర్ గార్డెన్‌లో మండల స్థాయి పద్మశాలి సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా నూతన పద్మశాలి కార్యవర్గాన్ని ఏకగ్రావంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా తాళ్ల రాజు, ఉపాధ్యక్షుడు బొల్లుపర్తి నందనం, ప్రధాన కార్యదర్శి పోతారం రాజు, కోశాధికారిగా దావత్ సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా కడవేర్గు స్వామి, కార్యదర్శి గుజ్జటి బాలకిషన్ ముఖ్య సలహాదారులుగా క్యాతం నగేష్, కార్యవర్గ సభ్యులు కొపంల్లి రమేష్, పుట్ట నాగరాజు, క్యాదరి నవీన్, తుమ్మ పవన్, శ్రీరాం, సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవాడం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్మలని ఎన్నుకునందుకు కుల సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కొండపోచమ్మకు తొలి బోనం



మాట్లాడుతున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** కుమ్మరుల అభివృద్దికి సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎబిసి కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు అన్నారు. అదివారం మండల పరిధిలోని శ్రీ కొండ పోచమ్మ అమ్మవారి అలయం వద్ద కుమ్మరుల బోనాల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బోనాల జాతరలో పాల్గొని మాట్లాడారు. కుమ్మరులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. అమ్మవారికి కుమ్మరులు తొలి బోనం సమర్పించే అనవాయితీ ఉందని అందులో భాగంగానే బోనాల జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అమ్మవారికి తొలి బోనంతో పోతరాజుల విన్యా సలతో అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, కుమ్మరుల ఉత్సవ కమిటీ చైర్మన్ గర్నెపల్లి రజిత రమేష్, జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, కుమ్మరి సంఘం నాయకులు దాచారం కనకయ్య, వర్కోలు సత్యనారాయణ, బూర్గుపల్లి గ్రామ నాయకులు k సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ప్రజలు కల నెరవేరబోతుంది

### క్రిస్మస్ వేడుకల్లో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో నూతంగా నిర్మించిన బస్టాండ్ సిద్ధమైందని ఈ నెల 30న ప్రారంభం అవుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండగా సందర్భంగా దుబ్బాక పట్టణంలో క్రైస్తవులు జరుపుకునే పవిత్ర పండగా వేడుకల్లో ఎంపి పాల్గొని అనంతరం దుబ్బాక పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు ఎన్నో సంవత్సరాల కల నెరవేరబోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనబస్టాండ్‌ని నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, ఆర్టీపి కార్పోరేషన్ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిల చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన బస్టాండ్ ప్రారంభోత్సవం ఉన్న నేపథ్యం లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, ఆర్‌అడ్‌బి జిల్లా అధికారి వెంకటేష్, ఉమ్మడి జిల్లా బిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, కౌన్సిలర్లు దేవుని లలిత, ఆస యాదగిరి, బిఆర్‌ఎస్ నాయకుడు రొట్టె రాజమౌళి పంతులు, సర్పంచులు పోతనక రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి



బెజ్జంకిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి



హుస్నాబాద్‌లో కేక్‌కట్ చేసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు/బెజ్జంకి/కొమురవెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
జిల్లాలో అదివారం క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని ప్రార్థన మందిరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరి ంచారు. ఉదయం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ నూతనవ స్త్రాలు ధరించి చర్చలకుచేరుకుని ప్రార్ధనలు చేశారు. కేక్ కట్‌చేసి శుభా కాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్లు క్రిస్మస్ విష్టతను, వివరించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని చర్చిల్లోకి క్రైస్తవుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రార్థనలు చేశారు. చర్చిలన్ని ఏసు నామస్మరణతో మార్మోగాయి. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**చిన్నకోడూరులో...**
చిన్నకోడూరు మండలంలో ఘనంగా క్రిస్మస్ జరుపుకున్నారు. చిన్నకోడూరుతోపాటు గోనెపల్లి, మల్లారం, మైలారం, గంగాపూర్, రాముని పట్ల, చర్ల అంకిరెడ్డిపల్లి, మాచాపూర్, అల్లీపూర్, చంద్లాపూర్ గ్రామాల్లో వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.

**నంగునూరులో...**
పాలమాకుల, నంగునూరు, ముండ్రాయి, రాజ గోపాల్‌పేట, నర్మెట్ట తదితర గ్రామాల్లో చర్చిలను అందంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. క్రైస్తవులు ప్రార్థనా మందిరాలకు వచ్చి ప్రార్థనలు జరిపి ఫాస్టర్‌ల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

**కొమురవెల్లిలో...**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. కొమురవెల్లితోపాటు ఐనాపూర్, తపాస్‌పల్లి, మరిముచ్చల, గౌరయపల్లి, గురవన్నపేట, రాంసాగర్, కిష్టంపేట తదితర గ్రామాల్లోని క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి బైబుల్ చేత బూని చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు చేశారు.

**బెజ్జంకిలో...**
క్రిస్మస్ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలు పండగ కళను సంతరించు కున్నాయి. భక్తులంతా అర్ధరాత్రి నుంచే వేడుకల్లో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న చర్చిలల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గుండారం గ్రామంలో గల చర్చిలో ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని సియోను ఇవాంజలికల్ చర్చిలో రాష్ట్ర అహార భద్రత కమిషన్ సభ్యులు వోరుగంటి అనంద్ అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదానం చేశారు. తోటపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో గల చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, రాజు, దేవయ్య పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**
**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :**
ప్రజలు ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో పాస్టర్ నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్‌మస్ వేడుకల్లో పాల్గొన్న ఆయన కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, కౌన్సిలర్లు కొంకటి నళిని రవి, బోజు రమాదేవి రవీందర్, చిత్తారి పద్మ, వాల సుప్రజ నవీన్‌రావు, బొల్లి కల్పన శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**క్రిస్‌మస్ వేడుకల్లో పాలొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్**
హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో గల చర్చిలో ఆదివారం జరిగిన క్రిస్‌మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్‌తో కలసి కేక్‌కట్ చేసి ప్రర్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొ ంకటి నళిని రవి పాల్గొన్నారు.

**బేతేలు ప్రార్థన మందిరంలో...**
హుస్నాబాద్‌లోని బేతేలు ప్రార్థన మందిరంలో ఆదివారం పాస్టర్ ఇజ్రయేల్ ఆధ్వర్యంలో క్రైస్తవులు క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రర్థనలు చేశారు. అనంతరం తోటి పాస్టర్ తిమోతితో కలసి కేక్‌కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వం అందజేసినక్రిస్‌మస్ కానుకలను పంపిణీ చేశారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపికలో పక్షపాతం లేదు

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త**
డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఎంపికలో ఎలాంటి రాకీయ జోక్యం ఉండబోదని ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిన్నటి ఎంపిక ప్రక్రియలో లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. పట్టణంలో ఇప్పటివరకు ఇళ్ళకోసం 1400 మంది దరఖాస్తులు చేసుకోగా 489 మంది అర్హులుగా తేల్చామని చెప్పారు. ఇందులో 284 ఇళ్ల లబ్ధిదారులకు అందచేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటిలో నిష్పక్షపాతంగానే ఎంపిక చేయడం జరుగుతుందని సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ అంశంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా అక్కడ ఏర్పాటు చేసిన బాక్సులో వేసి తమ అభిప్రాయాలను తెలియచేయాలని సూచించారు. ప్రజలు ఇళ్ల విషయంలో ఎలాంటి అపోహలను నమ్మకూడదని సతీష్‌కుమార్ చెప్పారు.

నిన్నటి ఎంపిక విషయంలో కొందరు మేధావులు సామాజిక మాధ్యమాల్లో ఆరో పణలు చేశారని ఇది సబబుకాదని సతీష్‌కుమార్ వివరించారు. ముందస్తుగా డ్రా పద్దతిన 160మంది పేర్లను తీయడం జరిగిందని మరోమారు ఇంకా పదిహేనురోజుల్లో డ్రా పద్దతిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అలాగే మరోమారు నెలాఖరున కూడా డ్రా పద్దతిన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని సతీష్‌కుమార్ వివరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలర్ వాలా సుప్రజానవీన్‌రావు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వంగ వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు మహ్మద్ అన్వర్‌హుస్సేన్ (వాహెబ్ పాషా), సతీషన్న నియోజకవర్గ అభిమాన సంఘం అధ్యక్షులు మార్క అనిల్‌కుమార్‌గౌడ్ ఉన్నారు.

**రాములపల్లి పంచాయితీ భవనానికి రూ. 20లక్షల మంజూరు**
హుస్నాబాద్ మండలం రాములపల్లి గ్రామానికి నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికిగాను తెలంగాణ ప్రభుత్వం 20లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకుగాను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, రాములపల్లి గ్రామ సర్పంచ్ గంగం మదన్‌మోహన్‌రెడ్డి హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌కు ప్రత్యేక శుభాకాంక్షలతో పాటు ధన్యవాదాలు తెలియచేసారు.

**విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి**
బిఆర్‌ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 28న పోతారం రోడ్డులో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమం 28 ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.



సమావేశంలోపాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేర్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** పట్టణంలోని పెద్దమ్మగడ్డ జెడ్పీ ఎస్‌ఎస్ బాలుర పాఠశాలలోని 1995-96 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ప్రేమతో ఆలింగనం చేసుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశ అనేది బంగారు భవిష్యత్తు లాంటిదని అలాంటి జీవితం మళ్లీరాదని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు జిల్లా అజయ్‌కుమార్, డ్బీటీసీ శెట్టె మల్లేశం, బీఆర్‌ఎస్‌నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్ ఉపాధ్యా యులు, నాగభూషణం, ఎలికట్టె అయిలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకార సహకార సంఘం అంతకపేట అధ్యక్షుడిగా రవి



కాశబోయిన రవికి స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన కాశబోయిన రవిని మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులుగా ఎంపికైనట్లు ముదిరాజ్‌మహాసభ ఉద్యోగవిభాగం అధ్యక్షులు యామరాజు, అక్కన్నపేట ఎంపిటిసి సభ్యులు పెసరు సాంబరాజులు చెపుతూ రవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపిటిసి సభ్యులు వేముల శ్రీనివాసరావు, గుడాటిపల్లి ఎంపిటిసి బొడిగె రవి, మంల ముదిరాజు మహాసభ అధ్యక్షులు కాశబోయిన యాదగిరి, కోశాధికారి నారదాసు ఈశ్వర్, యూత్‌విభాగం అధ్యక్షులు రమేష్‌తో పాటు డైరెక్టర్లు ఉన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన మంత్రి హరీష్

**చిన్నకోడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన మూర్తి బాల్‌రెడ్డి గురుస్వామి మృతి చెందారు. విషయంతెలుసుకున్న మంత్రి హరీష్‌రావు బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అయన వెంట ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు వేలేటి రాధాక్రిష్ణశర్మ, మండల పార్టీ అధ్యక్షులు కామున శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, ముత్యం రాములు, పన్యాల లింగారెడ్డి, మూర్తి అశోక్‌రెడ్డి, కొ ండం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఐక్యతతో ఉండి హక్కులు సాధించుకోవాలి

**తొగుట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** జిల్లా ట్రాన్స్‌కో పరిధిలోని తెలంగాణ విద్యుత్ అర్టిజన్ జాక్ అధ్వర్యంలో అదివారం తుక్కాపూర్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సికిందర్ పాల్గొన్నారు. తెలంగాణ విద్యుత్ అర్టిజన్ జాక్ భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన డిమాండ్స్, బేసిక్ పే, కన్వర్షన్ తదితర విషయాలపై చర్చించారు. అర్టిజన్ జాక్ ప్రతినిధులు ఐక్యతతో ఉండి భవిష్యత్‌లో హక్కులను సాధించుకునే దిశగా పోరాటం చేద్దామన్నారు.



మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం నేతలు

## వెంకట్‌రెడ్డికి నివాళులు

**నంగునూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బద్దిపడగ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తడిసిన వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అదివారం ఏర్పాటు చేసిన దశ దినకర్మలో మంత్రి హరీష్‌రావు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌తో కలిసి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్య క్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులతో పాటు బిఆర్‌ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఉపసర్పంచు షేక్‌మహ్మద్



బిఆర్‌ఎస్‌లో చేరిన షేక్‌మహ్మద్

**జోగిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరన్ సమక్షంలో రాయికోడ్ మండలం ఖంజమాల్పూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచు షేక్‌మహ్మద్ తన అనుచరులతో కలిసి ఆదివారంనాడు బిఆర్‌ఎస్‌లో చేరారు. అందోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచు షేక్‌మహ్మద్ పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో కలిసి బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్‌ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసిఆర్ హయాంలో జరుగుతున్న అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు, అందోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్రాంతికిరన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**న్యాల్‌కల్/ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకుని న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు పండగను భక్తి శ్రద్దలతో, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. అందంగా ముస్తాబు చేసిన గ్రామాల్లోని చర్చిలకు నూతన వస్త్రాలు ధరించి తమ పిల్లాపాపలతో చేరుకుని పాస్టర్ సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆ సందర్భంగా ఆయా చర్చిలలో క్రిస్మస్ కేక్‌లను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్‌ను పురష్కరించుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు ఆటల పోటీలు జరుపుకుని సంతోషాలను పంచుకున్నారు.

## దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ దయానంద్

**ఝరాసంగం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఆద్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని ఆదివారం హైద్రాబాద్ ఎమ్మెల్సీ దయానంద్ దర్శించుకున్నారు. బర్దీపూర్ ఆశ్రమంలో కొనసాగుతున్న దత్తగిరి మహారాజ్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆశ్రమానికి చేరుకున్న దయాకర్‌ను ఆశ్రమ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను, శనేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, ప్రముఖ వస్త్ర వ్యాపారి అల్లాడి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

**కేతకి ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు...**
మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ దయానంద్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకుని ఆలయ గర్బగుడిలో జంగమస్వాములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్, ఆలయ ధర్మకర్తలు ఎంపి నాగన్న, మేదపల్లి సర్పంచన పరమేశ్‌పాటిల్ తదితరులు ఉన్నారు.



దయానంద్ జ్ఞాపికను అందచేస్తున్న అవదూతగిరి మహారాజ్

## రోడ్డు ప్రమాదంలో న్యాయవాది మృతి

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో న్యాయవాది మృతి చెందిన సంఘటన అదివారం సిద్దిపేటలో జరిగింది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేటకు చెందిన న్యాయవాది దేశమంతరెడ్డి తన స్వగ్రామమైన నంగునూర్ మండలం ముండ్రాయికి వెళ్లి తిరిగి బైక్‌పై సిద్దిపేటకు వస్తుండగా రంగదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద రోడ్డు దాటుతుండగా హైదారాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టడంతో దేశమంతరెడ్డి అక్కడిక్కడే మృతి చెందారు. ఈ మేరకు సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

**చేర్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన రంగు నరేందర్ (45) గీత కార్మికుడు గత పదమూడు రోజుల క్రితం ప్రమాదావశాత్తు తాటి చెట్టుపై నుండి జారి పడి తీవ్రగాయాలై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Basheerbagh Branch Hyderabad, is dealing with financing business in the course of business **KOLICHE LIMI MADHUSUDHAN S/O SRI MALLESHAM** approa ched our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and parcel of Plot Bearing No.23 to an extent of 170 Square Yards in Survey No.136/A, Situated at Gramakantam Colony, Mutrajpally Village, Gajwel Mandal, Siddipet District under Gajwel Nagara Panchayat and bounded by: NORTH:- Plot No.22. SOUTH:- Plot No.24. EAST:-Land of Guntuki Mallesham, WEST:- 21'-0 Wide Road. Security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI KURMA VENKATESH S/O SRI KURMA SATTAIAH** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and parcel of land admeasuring 121 Square Yards in Survey No.453/2, Situated at Kothur Village, Mulugu Mandal, Siddipet District and bounded by: NORTH:- Donors' Open Place. SOUTH:- Others Land. EAST:- Donors'Open Place. WEST:- Donors'Open Place and 20'-0"Wide Road, Security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI KOKKONDA SAILU S/O SRI PENTAIAH** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.1-29/1in Gramakantha, (Assessment No.320624900037) all admeasuring an area 194-24 Square Yards or 162-40 Square Meters, having Plinth area 307 Square Feet with ACC, situated at Block No.1, Residential Area, Makthamasanpalli Village, Gajwel Mandal, Siddipet District under Makthamasanpalli Grampanchayat and bounded by: NORTH:- House of MD.Farooq.SOUTH:- House of Kokkonda Vijaya. EAST:-House of Shatham Sathaiah. WEST:- C.C.Road, Security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT. SALADI MANI W/O SRI SATYANARAYANA** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing Number 4-54/15 on Plot No.1, admeasuring an area of 96-0 Square Yarda or 80-26 Square Meters in Survey No.220/^C/1 & 220/2, Siutated at Kallakal Village, Toopran Mandal, Medak District and bounded by: NORTH:- Charch. SOUTH:- 15'-0" Wide Road. EAST:-Plot of Vendors. WEST:- 15'-0" Wide Road. Security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**


చిన్నారులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ఘనంగా క్రిస్మస్ పండగ

**రామచంద్రపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని ఆదివారం రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ల పరిధిలోని వివిధ చర్చిలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, బీఆర్‌ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, ఆయా చర్చిల పాస్టర్లు, పాల్గొన్నారు.

**రామయంపేట మండలంలో...**


రామయంపేటలో కేక్‌లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్టమస్ పండుగను కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తరుపున పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ పలువురికి కేకులు పంపిణీ చేశారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో కేకులు పంపిణీ చేసిన అనంతరం ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండు శివశంకర్, చింతల స్వామి, భైరం కుమార్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. రామయంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మెదక్ జిల్లా రామయంపేట్ మండలం ఝాన్సీలింగాపూర్, తొనిగండ్ల, లక్ష్మాపూర్, కాట్రియాల, పర్వతాపూర్, అక్కన్నపేట, రామాయంపేట, దామరచెరువు, కోనాపూర్, రాయిలాపూర్, డి ధర్మారం, ఆర్ వెంకటాపూర్, గ్రామాలలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్న క్రైస్తవులు గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఏసుక్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, శాంతి, త్యాగము అనే సుగుణాలు పాటిస్తే అందరి జీవితాలు సుఖ సంతోషాలతో నిండుతాయని అన్నారు. శాంతిసహనం సేవా భావం యేసు చూపిన మార్గాలు ప్రజల్లో గొప్ప వ్యక్తిత్వానికి నిరద్శంగా మనిషి యొక్క మనసు మారితే గ్రామ, పట్టణం, దేశం, ప్రపంచం శాంతిమయం అవుతుందని యేసు చూపిన బాటలో ముందుకు నడవాలని క్రైస్తవ సోదరులకు పిలుపునిచ్చారు.

**కంది మండలంలో...**

**కంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండగను ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో చర్చిలకు చేరుకుని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. మండల కేంద్రమైన కందిలోని చర్చిలో కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు సిహెచ్ మహేందర్,ఈ ప్రసాద్, సంగారెడ్డి, సత్తయ్య, పద్మారావు,రాజు, మల్లేశ్, కట్టు శేఖర్ కుమార్, సాయిలు, వహీద్, అంజయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**


గూడూర్‌లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు, ముక్తాపూర్, కరస్‌గుత్తి, ఔదత్‌పూర్ తదితర గ్రామాల్లో ఆదివారం క్రిస్మస్మ పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రజలు పండగను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు చేరుకుని ప్రార్థనలు చేశారు. గూడూర్‌లో క్రిస్మస్‌ను పురష్కరించుకుని క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆట పాటలతో గ్రామాలు సందడిగా మారాయి.

**సంగారెడ్డిలో...**


మాట్లాడుతున్న హ్యాండ్లూం కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ వేడుకలు సంగారెడ్డిలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. హోసన్న మినిస్ట్రీస్, సీఎస్ఐ చర్చ్, రాక్ చర్చ్, మెథడిస్ట్ చర్చ్, ప్రైమ్ చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా హ్యాండ్లూం కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ హాజరై ఆయన ఆధ్వర్యంలో క్రిస్మస్ (జీసస్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెరాసా నాయులు పల్పనూరి శేఖర్, ప్రేమానందం, విజయేందర్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, టౌన్ కార్యదర్శి పెరుమల్ల నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు చక్రి, కంది మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్, మల్లేశం, జీవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి భవనానికి విరాళం

**సంగారెడ్డి డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండగ సందర్భంగా సదాశివపేటలోని మిషన్ కంపౌండ్‌లో నూతనంగా నిర్మిస్తున్న చర్చి భవనానికి తన వంతు సహాయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి బి.చిరు 1లక్ష 11వేల 1వంద 11రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభు దివేనలు ఉండాలని, దేవుని కృపతో ఇంకా ఎదగాలని, జీవితంలో ఎనోన కార్యక్రమాలను నిర్వహించాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. దైవ సేవకులు రేవరెండ్ గిరిప్రసాద్, ప్రభు, నాగరాజ్, రాజు, భాస్కర్ మాని, లజర్, నవీన్, నితిన్, వాజీద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**నర్సాపూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద చింత కుంట శివారులోని జల హనుమాన్ ఆలయంలో 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో బాలనగర్‌కు చెందిన శ్యామ్ రీనా కుటుంబసభ్యులు పూజలు, చందనాభిషేకం, హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో శ్యామ్ రీనా దంపతులు సహకారం అందించినట్లు ఆలయ కమిటి చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్‌రీనా దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు చైర్మన్ సుధాకర్‌చారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రాధ క్రిష్ణ శర్మ, శివ, రాజు పంతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు


పాపన్నపేటలో...


అల్లాదుర్గంలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌కి నివాళులర్పిస్తున్న దృశ్యం


సదాశివపేటలో...

# అటల్ బిహారీ వాజ్‌పేయ్‌కి ఘన నివాళి

**జోగిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ జయంతిని జోగిపేటలో బిజెపి నాయకులు ఘణంగా నిర్వహించారు. వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వాజ్‌పేయి అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్‌గౌడ్, ఎర్రారం సతీష్, వెల్డింగ్ మాణయ్య, నందకుమార్, మహంకాళి వీరేశం, నర్సింహా రెడ్డి, మల్లారెడ్డి,ఖలీల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారంతా ప్రధానమంత్రి మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కాగా జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు సయ్య సాయి, జిల్లా నాయ కులు జగన్నాథం, టేక్మాల్ రాజు, పట్టణ కార్యదర్శి సుమన్, నాయకులు శివశంకర్, అజిత్, లక్ష్మన్ పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వాజ్‌పయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి భాగేష్, మండల ఉపాధ్యక్షులు వడ్ల శేఖర్, పాపన్నపేట పట్టణ అధ్యక్షులు సుంకరి కిష్టయ్య, మండల కార్యదర్శి చంద్రయ్య పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సంగారెడ్డి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతిని సదాశివపేటలోని పోలింగ్ బూత్‌స్థాయిలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు శివయ్య ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తోట చంద్రశేఖర్, శివకు మార్, సంతోష్, సతీష్, శ్రీకాంత్, మొగులయ్య, అంబదాస్, సంగమేశ్వర్, సత్యనారాయణగౌడ్, అరుణ,వీరేష్, జగత్ కృష్ణ, నవీన్, అశోక్, అశోక్ స్వామి, భవానిప్రసాద్ యాదవ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో బిజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయ్ 98వ జయంతిని ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. వాజ్‌పేయ్ ప్రజలకు సూపరిపాలన అందించారని, జ్ఞానశీలి వాజ్‌పేయ్ దేశంకోసం పరితపించిన వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల రాములు, అల్లాదుర్గం పట్టణ అధ్యక్షులు రంగరాజ్ రవికుమార్, కార్యకర్తలు శ్రీకాంత్, బోడ యాదగిరి, బి బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

### మున్నూరు కాపుసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్25 ప్రభాతవార్త:** మున్నూరు కాపులు ఐకమత్యంతో హక్కులను సాధించుకోవచ్చని ఏఎంసీ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టి జగపతి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం పిట్లంబేస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, సివిల్ సర్జన్ డా. శివదయాల్ హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయం తదితర రాంగాల్లో మున్నూరు కాపులు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రబల శక్తిగా ఎదుగుతున్నారన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెండల నాగభూషణం, ఆకుల రామకృష్ణ, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆది బలరాం, బట్టి రమేష్, కోశాధికారి మెరుగు రాజు, ఆయా సంఘాల అధ్యక్షులు చిత్తారి వెంకన్న, గట్టేష్, యువక మండలి జిల్లా కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, జిల్లా జర్నలిస్టుల ఫోరం కన్వీనర్ తిమ్మన్నగారి శ్రీధర్, మెదక్ కోఆర్డినేటర్ వీర్‌కుమార్, కులస్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో శనివారం ఉదయం విధుల్లో ఉన్న ఇద్దరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి గృహాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ రాజలింగం, శేఖర్, గూడూరి ఆంజనేయులుగౌడ్, శ్యాంసుందర్, శ్రీమాన్‌రెడ్డి, ఆవుల గోపాల్‌రెడ్డి, ఐతారం నర్సింలు, శ్రీనివాస్, అక్బర్, ప్రేమ్‌కుమార్, రమేష్‌గౌడ్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

ఫోటో9: చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృవ్యం

### కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు


బైబిల్ చదువుతున్న పాస్టర్ పాల్ చందర్

**కొల్చారం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కొల్చారంతో పాటు రంగంపేట, ఎనగండ్ల, సంగాయిపేట, పైతర, కోనాపూర్, తుక్కాపూర్, చిన్నఘనపూర్, రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, అంసానిపల్లి, కొంగోడ్, జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, వరిగుంతం తదితర గ్రామాల్లో క్రైస్తవులు ఉదయాన్నే స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. సంగాయపేటలో గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులు మాట్లాడుతూ మానవుల్లో దైవత్వం ఉందని చాటేందుకే క్రీస్తు భూమి మీద అవతరించాడని అన్నారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దేవుడు ఏసయ్య అని కొనియాడారు. పాపభీతితో అంధకారం అనుకున్న ప్రపంచానికి వెలుగునిచ్చే దేవుడు ఏసువు ప్రభువు అన్నారు. శాంతి, ప్రేమ, కరుణ, దయ, క్షమ, రక్షణ వంటి సుగుణాల వంటివి క్రిస్మస్ అని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ఏసు ప్రభువు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. శాంతి, సామరస్యంతో కొనసాగిస్తే మానసిక ఉల్లాసాలతో ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. తమ తమ గ్రామాల్లో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మెదక్ పట్టణంలోని చర్చిలో నిర్వహిస్తున్న క్రిస్మస్ ఉత్సవాల్లో పాల్గొనడానికి గ్రామీణ ప్రాంతాల నుడి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**మెదక్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌నాయకుడు లింగంరాజ్ తండ్రి రాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట రైతు బంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లతీఫ్, వెంకటేశం, సతీష్, శేఖర్‌గౌడ్, రవిందర్,నరేష్, రాజ్‌కుమార్, శ్రీహరి, మధు, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**మెదక్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** రాజకీయాలు చేసే వారు చాలా మంది ఉన్నారు కానీ...సుపరిపాలన అందించే మహనుభావుల సంఖ్య చాల తక్కువ అని, ఈ ప్రస్తావన వచ్చినప్పుడు గుర్తుకువచ్చే మహనుభావుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయిఅని బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. చిన్నశంకరంపేటలో ఆదివారం భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా మండల పరిధి సూరారం గ్రామంలో వాజ్‌పేయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో చిన్నశంకరంపేట పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వనం నర్సింలు, ఆకుల రాజు, డప్పు స్వామి, స్వామి, సంతోష్,మహిళా మోర్చ అధ్యక్షురాలు మంజుల, నాగరాజు, గంగాధర్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటయ్య, వెంకటేశం, సత్తయ్య, శేషు, బుజ్జన్న, విజయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కొల్చారం, డిసెంబర్25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో ఆదివారం భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకులను బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను రామాయంపేటలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి జయంతి పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు శ్రీరాం ముత్తయ్య, బాలరాజు, మైనార్టి నాయకుడు జహీర్, సతీష్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మెదక్ మున్సిపల్ కార్మికుల మృతికి సంతాపం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మెదక్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మున్సిపల్ కార్మికులకు రామాయంపేట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆదివారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మున్సిపల్ కార్యాలయం వద్ద మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన చర్చిలు

**మెదక్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలంలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే స్నానమాచరించిన కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. దీంతో చర్చిలన్ని క్రైస్తవులతో కిటకిటలాడాయి. ప్రత్యేక ప్రార్థనల అనంతరం క్రైస్తవులు ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలన్ని రంగురంగుల విద్యుత్ దిపాలతో అలంకరించారు. చిన్నశంకరంపేటతో పాటు మల్లుపల్లి, అంబాజీపేట, గవ్వలపల్లి, కొర్విపల్లి, ఖాజాపూర్ తదితర గ్రామాలలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చర్చిలకు వెళ్లి కెక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

### పెన్షనర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**సదాశివపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** రిటైర్డ్ పెన్షర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సంఘం అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవాన్ని విశ్రాంతి ఉద్యోగ సంఘం కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు కృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, సోమలింగంలకు శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ దివాకర్ మాట్లాడుతూ డిఎస్ మహనీయుడు ఎంతో కృషిచేసి సుప్రీంకోర్డులో వాదించి పెన్షనర్లకు ఈ సౌకర్యం కల్పించారన్నారు. సన్మాన గ్రహిత శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు రిటైర్డ్ పెన్షనర్లకు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశం, అంబటి విశ్వనాథం, రుక్మయ్య, అంబయ్య, బషీరోద్దిన్, కృష్ణయ్య, మగ్దూమ్ తదితరులు పాల్గొన్నారు.

### మనుస్మృతి భావాలను మట్టిలో పాతి పెట్టాలి


మనుస్మృతిని దగ్ధం చేస్తున్న కెవిపిఎస్, సామాజిక ప్రజా సంఘాలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మనుస్మృతి భావాలను మట్టిలో పాతి పెట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటి సభ్యులు కాశపాక ఇమ్మయ్య, టిఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణు, ఎస్ఎస్టీ జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజ్, స్వేరో నాయకులు సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి దహన కార్యక్రమం కెవిపిఎస్, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం మాట్లాడుతూ దేశంలో మెజార్టి ప్రజలకు చదువు సంపదలు దూరం చేయాడానికి మానసిక చట్టాల ద్వారా దోపిడి పీడనాలతో వంశపారంపర్యంగా అమలు జరుపుతూ అసమానతలకు మూలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, బాలరాజు, కృష్ణ భీమ్, రవి విరాట్, జయరాజ్, శ్రీనివాస్, దళితసంఘాల నాయకులు సురేష్, జై భారత్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్‌ఎస్ పార్టీలో చేరికలు


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరుతున్న దృశ్యం

**కంగ్టి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో వివిధ పార్టీల నుండి సుమారు 50 మంది ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో ఆదివారం చేశారు. ప్రభుత్వ పథకాలను ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఈ సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో నువ్వుల సాయన్న, మొల్ల గౌస్, రఫీక్ బాగ్వాన్, సల్మాన్, సంజు ముదిరాజ్, సాయిలు ముదిరాజ్, ఎస్ మైతాబ్, బాగ్వాన్ అలి, చిలుకా నవీన్, పాకిల్ మైమ్మూద్ సాబ్ ఈ కార్యక్రమంలో తడ్కల్ సర్పంచ్ గడ్డపు మనోహర్, ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, జెడ్పిటీసీ కోట లతితఆంజనేయులు, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎస్‌కె గంగారం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**నర్సాపూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని సిఎస్ఐ వెస్లి చర్చిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కెక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. అదే విధంగా మండల పరిధిలోని నాగులపల్లి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్‌లోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ ఎమ్ ప్రభాకర్, సెక్రటరి ఆహరోల్,జైపాల్, శ్రీనివాస్,పిసి అభ్యర్థులు నవిన్, రాజ్‌కుమార్, కమిటి సభ్యులు ప్రభాకర్, వినయ్, సాగర్, ఎసుపాదం, ప్రసాద్, సుశిల, నవిన్, వినోద్, సాగర్, శ్రీనివాస్, డానియల్, ఇందిరా, సుధాకర్, అలిసమ్మ, ప్లారెన్స్, వికలిప్, వసంత,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో ఘనంగా వాజ్‌పేయి జయంతి

**నర్సాపూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:** మాజీ ప్రధాని, దివంగత నేత అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ మెరకు వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకులు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, బోడ రాజేందర్, యాదగిరి, నాయకులు మిరారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలరాజ్, బిజెపి నాయకులు బాల్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం